క్లుప్తంగా

వైభవంగా పుష్పయాగం



పుష్పయాగం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

కలికిరి(వాల్మీకిపురం) : ఈ నెల 2 నుంచి వైభవంగా మొదలైన వాల్మీకిపురం పట్టాభిరామాస్వామి ఆలయ సాలకట్ల బ్రహ్మోత్సవాలు పుష్పయాగంతో శనివారం ముగిశాయి. ఉదయం స్వామివారికి సుప్రభాతం, 7.30 గంటలకు శుద్ధి, పంచాంగ శ్రవణం, తోమాల సేవ, అర్చణ, మొదటి గంట, శాత్తుమొర, 8.30 గంటల నుంచి సర్వదర్శనం, మధ్యాహ్న 12గంటలకు ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం, సాయంత్ర 5.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పుష్పయాగం, మహా నైవేద్యం, అనంతరం భక్తులకు పుష్పప్రసాద వితరణ చేశారు.

వేడుకగా రథోత్సవం

గుర్రంకొండ : మండలంలోని రామాపురం గ్రామంలో వెలసిన శ్రీ జ్ఞానాభిరామస్వామి ఆలయంలో స్వామివారి రథోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం వేకువ జామునే స్వామివారికి గరుడోత్సవం నిర్వహించారు. అనంతరం రంగురంగుల పుష్పాలతో అందంగా అలంకరించిన స్వామివారి రథంపై స్వామి సతీ సమేతంగా కొలువుదీరారు. రామనామస్మరణతో రథోత్సవం కనులపండుగగా గ్రామపురవీధుల గుండా సాగింది. పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని స్వామివారికి చేశారు. పలువురు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా హనుమాన్ జయంతి

గుర్రంకొండ : మండలంలోని గుర్రంకొండ, ఎగువఅమిలేపల్లె, మామిళ్లవారిపల్లె, టి.పసలవాండ్లపల్లె, తరిగొండ గ్రామాల్లో హనుమాన్ జయంతిని ఘనంగా జరిగాయి. శనివారం ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో వేకువ జామునే స్వామివారికి పలురకాల నైవేద్యాలు సమర్పించారు. పలు రకాల పండ్లు, స్వీట్లు, వడలతో అలంకరించి మాలలు వేశారు. పలుచోట్ల తమలపాకులతో ఆకుపూజ చేశారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. పలు ఆలయాల్లో భక్తులకు అన్నదానం చేశారు.

కనీయం..రాములోరి కల్యాణం

బి.కొత్తకోట : బి.కొత్తకోట పోకనాటివీధిలో వెలసిన కోదండరామస్వామి ఆలయ ప్రాంగణంలో సీతారాముల కల్యాణ వేడుక కనుల పండువగా జరిగింది. ఏటా శ్రీరామనవమి పురస్కించుకుని నిర్వహించే కల్యాణోత్సవ వేడుక నిర్వహణకు వైభవంగా ఏర్పాట్లు చేశారు. సీతారాముల ఉత్సవ మూర్తులను వేదికపై కొలువుదీర్చి వేద మంత్రోచ్చరణాల మధ్య కల్యాణోత్సవం జరిపించారు. ఈ వేడుకను తిలకించేందుకు పట్టణ ప్రజలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. పోకనాటివీధికి చెందిన దంపతులు కల్యాణోత్సవంలో పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులకు భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అన్నదానం చేశారు.

అంబేడ్కర్ జయంతిని జయప్రదం చేయండి

కేవీపల్లె : మండలంలో నిర్వహించనున్న అంబేడ్కర్ జయంతిని జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు ముల్లంగి చంద్రయ్య, ఈపూరి ఆంజినేయులు అన్నారు. శనివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 14 సోమవారం ఉదయం 10 గంటలకు మండలంలోని గర్నిమిట్ట యల్లమ్మ ఆలయం నుంచి కేవీపల్లెలోని అంబేడ్కర్ విగ్రహం వరకు అంబేడ్కర్ చిత్రపటంతో ఊరేగింపు ఉంటుందని తెలిపారు. దళిత, గిరిజన అన్ని ప్రజా సంఘాలు, అంబేడ్కర్ వారసులు, అభిమానులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, నాగేశ్వర, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్‌మైండ్స్ సేవలు ప్రశంసనీయం

–సినీ నటుడు షఫీ



మొక్క నాటుతున్న సినీ నటుడు షఫీ

మదనపల్లె సిటీ: హెల్పింగ్‌మైండ్స్ సేవలు ప్రశంసనీయమని ప్రముఖ సినీ నటుడు షఫీ అన్నారు. శనివారం స్థానిక శ్రీకృష్ణా కళ్యాణమండపంలో హెల్పింగ్‌మైండ్స్ స్వచ్ఛంద సంస్థ 12వ వార్షికోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన షఫీ మాట్లాడుతూ యువత అందరూ కలిసి సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. 12 సంవత్సరాలుగా మదనపల్లె పరిసర ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు, పుస్తకాలు పంపిణీ, వానరాలకు పండ్లు పంపిణీ, మొక్కలు నాటడం, క్యాన్సర్ బాధితులకు కేశాలుదానం, అనాథ శవాలకు అంత్యక్రియలు, ఫుడ్‌బ్యాంకు వంటి సేవలు అందిస్తున్నారన్నారు. సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం రక్తదాతలు, కేశాలు దాతలకు సినీ నటుడు షఫీ అభినందించి మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు అబూబకర్‌సిద్దిక్, సభ్యులు దినకర్, పురుషోత్తం, బషీర్, కిరణ్, ఐఎన్‌టీయుసి నాయకులు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రతిభ

మదనపల్లె సిటీ : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ విద్యార్థులు సత్తా చాటారని ప్రిన్సిపాల్ బాలకృష్ణమూర్తి తెలిపారు. సీనియర్ ఇంటర్ బైపిసిలో సబుల్‌ఫిర్దోస్ 982 మార్కులు, సీఈసీలో ఎస్.సమీరా 939, హెచ్‌ఈసీలో ఎబి.ఇక్రానా 959 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారన్నారు. ఒకేషనల్ విభాగంలో ఏటీ కోర్సులో ఎస్.అర్షియా 945, నర్సింగ్ కోర్సులో హలీమా 941, సిరికల్చర్ కోర్సులో వి.ఆర్.రుచిత 912 మార్కులు సాధించారన్నారు.

మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలోఎస్.అఫ్సానా 456 మార్కులు, బి.రోహిణి 449 మార్కులు, బైపిసి విభాగంలో సఫియాఫిర్దోస్ 421 మార్కులు, హెచ్‌ఈసీలో నాగమణి 473 మార్కులు, సీఈసీలో శారద 434 మార్కులు సాధించారన్నారు. ఒకేషనల్ విభాగంలో సిరికల్చర్ కోర్సులో చరిత 472 మార్కులు, ఇందు 461 మార్కులు, నర్సింగ్ కోర్సులో 470 మార్కులు సాధించారన్నారు. అధ్యాపకులు కృషితో మంచి మార్కులు సాధించారు.

గురుకుల విద్యాలయంలో...

మదనపల్లె పట్టణం చంద్రకాలనీని ఎపిఎస్‌డబ్యుఆర్ జూనియర్ కాలేజీ ఇంటర్మీడియట్ ఫలితాల్లో మొదటి సంవత్సరం 100 శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ వసుంధరాదేవి తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 94 శాతం సాధించినట్లు తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో రెడ్డిప్రియ 956 మార్కులు, హర్షిత 956 మార్కులు, బైపీసీ విభాగంలో వనజ 962 మార్కులు వచ్చాయన్నారు. జూనియర్ ఇంటర్‌లో ఎంపిసిలో పూర్ణతేజ 448, బైపిసిలో 425 మార్కులు సాధించినట్లు తెలిపారు.

రామసముద్రంలో..

రామసముద్రం : ఇంటర్ ఫలితాల్లో మోడల్‌స్కూల్ విద్యార్థి టాపర్‌గా నిలిచారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో సుస్మిత 960, హిమశ్రీ 950, ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో గీత 448, మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మునస్వామినాయక్ తెలిపారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో గగన్ 913 మార్కులు సాధించి కళాశాలకు టాపర్‌గా నిలిచాడు. సెకండ్ ఎంపీసీలో వైష్ణవి 903, సెకండ్ సీఈసీలో చందు 841, ఫస్ట్ సీఈసీలో గీత 432, అమిత్‌కుమార్ 410, బాబు 393 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ చిట్టిబాబు తెలిపారు. అలాగే కేజీబీవీలో సెకండ్ ఇయర్ సీఈసీలో స్రవంతి 910, అశ్విని 883, ఫస్ట్ ఇయర్‌లో తులసి 427, మౌనిక 418 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మస్తాన్‌బి పేర్కొన్నారు.

బి.కొత్తకోటలో...

బి.కొత్తకోట : ఇంటర్ పరీక్షల్లో ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభచాటారు. రెండో సంవత్సర బైపీసీ విద్యార్థి కె.శ్రావణి 970 మార్కులు సాధించింది. ఎంఈసీలో విద్యార్థి అర్చన 897 మార్కులు, ఎంపీసీలో జ్ఞానదీప్ 871 మార్కులు, సీఈసీలో గంగోత్రి 852 మార్కులు సాధించారు. రెండో సంవత్సరం 30 మంది పరీక్షలు రాయగా 25 మంది పాసయ్యారు. మొదటి సంవత్సరంలో బైపీసీలో రెడ్డిప్రసన్న 411, ఎంపీసీలో ప్రవల్లిక 427, సీఈసీలో అభిలాష్ 457, ఎంఈసీలో నందిని 390 మార్కులు సాధించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫలితాల్లో రెండో ఏడాది ఎంపీసీ విద్యార్థి బిందుశ్రీ 942, బైపీసీ విద్యార్థి పూజిత 870, సీఈసీ విద్యార్థి ఇర్ఫాన్ 880, హెచ్‌ఈసీ విద్యార్థి పావని 880 మార్కులు సాధించారు. మొదటి సంవత్సర ఇంటర్‌లో ఎంపీసీ విద్యార్థి లుబ్నా కౌసర్ 427, బైపీసీ విద్యార్థి హర్షవర్ధన్ 424, సీఈసీ విద్యార్థి చంద్రిక 453, హెచ్‌ఈసీ విద్యార్థి పి.వెంకటలక్ష్మి 450 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ గోపాల్ నాయక్ తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు

కేజీబీవీలో..

కురబలకోట : మండలంలోని ముదివేడు దగ్గరున్న కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎస్.హర్షిత 960 మార్కులు సాధించింది. ఎం. దీపిక ప్రథమ సంవత్సరంలో 500కు 488 మార్కులు సాధించింది. మోడల్ స్కూల్ విద్యార్థి ఎస్.లవకుమార్ ఎంపీసీలో 951 మార్కులు సాధించాడు.

పెద్దమండ్యంలో..

పెద్దమండ్యం : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో స్థానిక మోడల్ పాఠశాలలో 93 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ రామాంజులునాయక్ శనివారం తెలిపారు. బైపీసీలో ఎస్ మమజిగిని 953 మార్కులు, ఎంపీసీలో ఎస్ శిరీష 966 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో అమృత 452 మార్కులు, బైపీసీలో సీ హేమలత 420 మార్కులు సాధించారు. అలాగే కలిచెర్ల జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 90శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు కాగా, ప్రథమ సంవత్సరం ఫలితాలలో 67 శాతం ఉత్తీర్ణులైనట్లు కళాశాల ప్రినిపల్ నాయుని అమరేంద్ర, వైస్ ప్రిన్సిపాల్ రవీంద్ర తెలిపారు.

నిమ్మనపల్లెలో..

నిమ్మనపల్లె : ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రెడ్డివారిపల్లె ఆదర్శ పాఠశాల, ముష్టూరు కస్తూర్బా విద్యాలయం విద్యార్థులు సత్తా చాటారు. రెడ్డివారిపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థిని బేబీ సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 959 మార్కులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎం.అంజలి 927, ఎం.కీర్తి 926 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో రెడ్డివారిపల్లె మోడల్ స్కూల్ విద్యార్థిని షాలిని 944 మార్కులతో ప్రతిభ చాటింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఎస్. అర్షద్ సిఇసి విభాగంలో 923 మార్కుల సాధించింది. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎస్.తమన్నా కౌసర్ 444, ఆర్.రెడ్డీశ్వరి 442, మోడల్ స్కూల్ కి చెందిన చాప్రీత్ 430 బైపీసీ విభాగంలో మోడల్ స్కూల్ కి చెందిన విద్యార్థిని ఫలీషా అజ్మ 426 సిఇసి విభాగంలో కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థిని బి.అంకిత 438 మార్కులు సాధించి సత్తా చాటారు.

ఇంటర్‌లో మెరిసిన ఆర్సీ హిమవర్షరెడ్డి

కురబలకోట : కురబలకోట మండల జెసిఎస్ కన్వీనర్, వైఎస్సార్ సీపీ నాయకుడు నడింపల్లె ఈశ్వర్‌రెడ్డి కుమార్తె ఆర్సీ హిమవర్షరెడ్డి ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించింది. ఈమె తిరుపతిలోని ప్రైవేటు కళాశాలలో ఎంపీసీ చదివింది. ఇంటర్ ఫలితాల్లో 1000కి 987 మార్కులు సాధించి పలువురి మన్ననల్ని అందుకున్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ

కె.వివపల్లె : ఇంటర్ పరీక్ష ఫలితాల్లో గ్యారంపల్లె గురుకుల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభకనపరిచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చెన్నకేశవులు తెలిపారు. పవన్‌కుమార్-986 మార్కులు, అబ్దుల్‌సమీర్-984 మార్కులు సాధించినట్లు తెలిపారు. వగళ్ళ కస్తూర్బా గాంధిబాలికల గురుకుల పాఠశాలలో ద్వితీయ సంవత్సరంలో పి.నిత్యశ్రీ 961మార్కులు, గ్యారంపల్లె గురుకుల కళాశాల, వగళ్ళ కెజిబివి, కెవిపల్లె ఎపి మోడల్ స్కూల్ ద్వితీయసంవత్సరం ఫలితాల్లో వందశాతం సాధించినట్లు యంఈఓ రెడ్డిబాష తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన బాలిక

పెద్దతిప్పసముద్రం : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో స్థానిక కస్తూర్బా బాలికా విద్యాలయం బాలికలు సత్తా చాటారు. శనివారం వెలువడిన ఫలితాల్లో 19 మంది బాలికలకు గాను 17 మంది ఉత్తీర్ణత సాధించగా ఇందులో పి.శ్రవంతి (బైపీసీ)లో 1000కి 971 మార్కులు సాధించినట్లు ఎస్ఓ శైలజ తెలిపారు.

గుర్రంకొండలో..

గుర్రంకొండ : ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్థానిక తెలుగు ప్రభుత్వ జూనియర్‌కళాశాలకు చెందిన ఎస్.నబీదా 970 మార్కులు సాధించింది. బైపీసీ రెండవ సంవత్సరంలో తబసుమ్ 960 మార్కులు సాధించింది.

కలికిరిలో..

కలికిరి : ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ డా. ఎంవీ విజయ్ కుమార్ తెలిపారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో టి.భావన 934, కె.యశివని 919, సీఈసీ విభాగంలో సి.రెడ్డి హేమావతి 956 మార్కులతో జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే కె.దివ్యతేజ 927 మార్కులతో కళాశాలలో రెండవ స్థాయిలో నిలిచినట్లు తెలిపారు.

ఆదర్శంగా ఆదర్శ పాఠశాల

కలకడ : ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఆదర్శపాఠశాల విద్యార్థిని షేక్ మిన్హ 983 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ మల్లంగ్‌షావల్లి తెలిపారు. బైపీసీలో సమ్రీన్ 974మార్కులు, అఖిల 947, సల్మాన్-939 మార్కులు సాధించారు. అలాగే కస్తూర్బాగాంధి బాలికలగురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరం 29మందికి 29 మంది, ద్వితీయ సంవత్సరం 27మందికి 27 మంది ఉత్తీర్ణత సాధించారు.

తంబళ్లపల్లెలో..

తంబళ్లపల్లె : మండలంలో ఇంటర్మీయట్ మొదటి,ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో అమ్మాయిలు హవా చాటారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో రుకియాతబుస్సుం మొదటి సంవత్సరంలో ఎంపిసిలో 418 ,యామిని 415 మార్కులు సాధించారు. సీఈసీలో సాయిజ్యోతి 419, ద్వితీయ సంవత్సరం బైపీసీలో శ్రావణి 944 మార్కులు, రెడ్డిశేఖర్ ఎంపీసీలో 907 మార్కులు, వెంకటరమణ సీఈసీలో 870 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ అమరేంద్రకుమార్ తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్‌లో మొదటి సంవత్సరం పావని సీఈసీలో 451, ప్రవల్లిక ఎంఈసీలో 463, అస్మిత ఎంపిసిలో 457 మార్కులు , జ్యోతి ఎంపిసిలో 452 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో మానస ఎంఈసీలో 959, జనార్ధన్ ఎంపిసిలో 953, సమ్రీన్ బైపిసిలో 932 సాధించినట్లు ప్రిన్సిపాల్ హేమంత్‌కుమార్ తెలిపారు.



కె. రెడ్డి హేమావతి (956) టి. భావన(934) కె.దివ్యతేజ (927) సబుల్ ఫిర్దోస్(982) ఇక్రానా(959) బిందుశ్రీ (942) శ్రావణి (970) ఎస్. హర్షిత(960) ఎస్. లవకుమార్(951) గగన్(960)



బేబీ (959) ఎం.అంజలి (927) ఎం.కీర్తి (926) హిమవర్షరెడ్డి (987) పవన్‌కుమార్(986) అబ్దుల్ సమీర్(984) శైలజ (971) షేక్.మిన్హ(983) సమ్రీన్(974) అఖిల)947)



అఫ్సానా(456) సఫియాఫిర్దోస్(421) ఎం. దీపిక (488)

విజయకేతం చూపుతున్న శ్రీ క్రిష్ణారెడ్డి సిద్దార్థ కాలేజీ విద్యార్థులు



ప్రతిభ చూపిన విద్యార్థులతో జ్ఞానాంబిక అధ్యాపక బృందం



బైపీసీ టాపర్‌ను అభినందిస్తున్న డైరెక్టర్ శివశంకర్,అధ్యాపకులు



విద్యార్థులతో వెంకటరెడ్డి సిదార్థ కాలేజీ అధ్యాపకులు



జ్ఞానాంబిక విద్యార్థిని ప్రతిభ

మదనపల్లె సిటీ : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో మదనపల్లె పట్టణం జ్ఞానాంబిక జూనియర్ కాలేజీకి చెందిన షేక్ షాజియా బైపిసి విభాగంలో 440 మార్కులుగాను 435 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటింది. శనివారం కాలేజీలో కరస్పాడెంట్ రాటకొండ గురుప్రసాద్, ప్రిన్సిపాల్ రమాదేవి వివరాలు తెలిపారు. సీనియర్ ఎంపిసి విభాగంలో రెడ్డిసాయిదర్శన్ 985, బి.ఈశ్వరేంద్రజ 984, బైపిసి విభాగంలో షేక్ నాజియా 977, షేక్ షహనా 976, ఎంఈసీ విభాగంలో కె.ఎస్.లక్ష్మి నరసింహ 979, జి.అమని 978, సీఈసీ విభాగంలో ఎస్.వైష్ణవి 979, మొగల్ అర్షుబేగం 955 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఎ.చందన 463 మార్కులు, కె.హర్షవర్ధన్‌రెడ్డి 463, డి.రీతు 460, ఎం.ఎస్.తంజీస్ 460, బైపిసి విభాగంలో కె.తాస్మియా 434, ఎంఈసీ విభాగంలో ఎస్.గాయిత్రి 488, షేక్ సయ్యద్‌బాషా 482, సీఈసీ విభాగంలో పి.హర్షిత 468, బి.వసుందర 463 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అధ్యాపక బృందంతో కలిసి అభినందించారు.

శ్రీకృష్ణారెడ్డి సిద్దార్థ అత్యుత్తమ ఫలితాలు :

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో మదనపల్లె శ్రీ కృష్ణారెడ్డి సిద్దార్థ కాలేజీ అత్యుత్తమ ఫలితాలను సాధించినట్లు కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్.క్రిష్ణారెడ్డి తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఎ.వెంకటసాయిదీపక్ 989,సాయిసుదీక్ష 984, ఎస్.సుఫియాన్ 984,కావ్య శ్రీ 983, ఎస్.స్పందన 979, బైపిసి విభాగంలో బి.హర్షిత 989, ఆర్.జాహ్నవి 986 మార్కులు.ఎంసీలో లావణ్య 941, నవ్యశ్రీ 897, మదన్‌మోహన్ 937 మార్కులు సాధించినట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఎంపిసి విభాగంలో కె.హాసిని 462, డి.భరత్‌కుమార్ 462, పి.మహతి 461, మాధురి 461, ఎల్.జ్యోతిస్వరూప్ రెడ్డి 461, నిఖిల్‌చక్ర 460, ఎస్.ఉస్మాకౌసర్ 429, బైపిసి విభాగంలో హర్షియాజైనబ్ 423, మహమ్మద్ అష్రఫ్ 423, సీఈసీ విభాగంలో ప్రియ 477, మోక్షిత 459, పవిత్ర 445 మార్కులు సాధించినట్లు తెలిపారు. వీరిని కాలేజీ అధ్యాపక బృందం అభినందించారు.

వికాస్ విద్యార్థుల ప్రతిభ :

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో మదనపల్లెలోని శ్రీవికాస్ జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రతిభ చాటారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో ఎస్.చేతన 1000 మార్కులకు 989 మార్కులు సాధించి జిల్లాలో టాపర్‌గా నిలిచింది. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో బి.స్టాన్లీసెబాస్టియన్ 470 మార్కులకు 462 మార్కులు సాధించినట్లు శ్రీవికాస్ జూనియర్ కాలేజీ డైరెక్టర్, ప్రిన్సిపాల్ ఈ.శివశంకర్ తెలిపారు. కాలేజీ స్థాపించిన అనతికాలంలోనే మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. విద్యార్థిని చేతనను కాలేజీ అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

వెంకటరెడ్డి సిద్ధార్థ హవా

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో మదనపల్లె శ్రీ వెంకటరెడ్డి సిద్దార్థ జూనియర్ కాలేజీ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. శనివారం కాలేజీ ప్రిన్సిపాల్ ఈ.వెంకటరెడ్డి ,ఏఓ హేమంత్‌లు ప్రతిభ కనబరిచిన విద్యార్థుల వివరాలను తెలియజేశారు. కాలేజీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటి వరకు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ విభాగంలో తభసుం 465, సమీన 464, లక్ష్మికుమార్‌రెడ్డి 463, సాయిదీక్షిత 463, అజయ్‌కుమార్ 462, నిమ్రా 461, అఫ్సాన్‌బేగ్ 461, జితేశ్వర్ 461, పవన్‌తేజ 461, తరుణ్‌కుమార్ 461, హితేష్ 460, అరాఫత్ 460, శ్రీజా 460, పహినాజ్ 460, రోహిత 460 మార్కులు సాధించినట్లు తెలిపారు.సీనియర్ ఇంటర్ ఎంపిసిలో దేదీప్యసాయి 987, బైపిసిలో రోషిణి సుహైలా 986 మార్కులు సాధించారన్నారు. అలాగే మల్లికార్జున 985, అల్మాష్ 984, బాలనాగ హాసిని 985, మిథన్‌హరిహరన్ 984, అస్మా 983, నవ్యశ్రీ 982, జవహర్ పాతియా 981, గంగోత్రి 980, తనుశ్రీ 980 మార్కులు ఎంపీసీ విభాగంలో సాధించినట్లు తెలిపారు. వీరిని కాలేజీ అధ్యాపక బృందం అభినందించారు.

సాక్షి ప్రతినిధులపై కేసులు ఎత్తివేయాలి

- క్రిమినల్ కేసులు పెట్టడమంటే పత్రికా స్వేచ్ఛను హరించడమే
- సబ్ కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేత



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్ట్ సంఘాల నాయకులు

మదనపల్లె : గుంటూరు జిల్లా పల్నాడులో ఏప్రిల్ 3న హత్యోదంతంపై సాక్షి దినపత్రికలో రచించిన కథనాల ఆధారంగా, పత్రిక ఎడిటర్ ఆర్ ధనుంజయరెడ్డి, మరో ఆరుగురు సాక్షి ప్రతినిధులపై ప్రభుత్వం కక్షపూరితంగా క్రిమినల్ కేసులు నమోదు చేయడాన్ని మదనపల్లె ప్రెస్ క్లబ్ సభ్యులు, ఏపీడబ్ల్యూజే ప్రతినిధులు ఖండించారు. పత్రికా ప్రతినిధుల పై ప్రభుత్వ వైఖరిని జర్నలిస్ట్ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఆమెరకు శనివారం మదనపల్లె ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు తోపాటు కార్యవర్గ సభ్యులు ఏపీడబ్ల్యూజే ప్రతినిధులు విలేకరులతో కలిసి స్థానిక సబ్ కలెక్టరేట్లో తహసీల్దార్ ధనుంజయలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్త రాయడం సమాజంలో జర్నలిస్టు ప్రాథమిక ధర్మం. కక్ష సాధింపు చర్యలో భాగంగా కేసులు పెట్టినట్లు భావిస్తున్నామన్నారు. రాజ్యాంగానికి ఏ వ్యవస్థ అతీతం కాదు. విలేకరి వార్త రాస్తే ఎడిటర్లపై కేసులు పెడుతున్నారు. ఒక సంఘటనను యథాతథంగా వాస్తవాలతో ప్రచురించడం తప్పా? నిజాలు రాస్తే గొంతు నొక్కేస్తారా? హత్యను హత్య అని చెప్పినందుకు 'సాక్షి' ఎడిటర్ ఆర్. ధనంజయరెడ్డి, మరో ఆరుగురు జర్నలిస్టులపై అక్రమంగా కేసు పెట్టించడం దుర్మార్గం. ఇది ముమ్మాటికీ స్వేచ్ఛకు సంకెళ్లు వేయడమే అన్నారు. సాక్షి ఎడిటర్‌తో పాటు ఇతర జర్నలిస్టులపై పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీధర్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ బాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు, కార్యదర్శులు చంద్ర,కిరణ్, జర్నలిస్టులు శివ, గుణ, శ్రీనాథ్, చందు, మహా న్యూస్ మోహన, ఐ న్యూస్ శ్రీనివాస్, హెచ్‌ఎంటీవీ శ్రీనివాసులు, ఆర్ టి వి శ్రీనివాసులు, గోపాల్, బాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలని రిలే దీక్ష



రిలే నిరాహార దీక్షలు చేస్తున్న నాయకులు

మదనపల్లె : రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలని సీపీఐ కాంగ్రెస్ బాస్ నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ, ఇన్సాఫ్ ఆధ్వర్యంలో ఇన్సాప్ కన్వీనర్ ముబారక్ అధ్యక్షతన స్థానిక బెంగళూరు బస్టాండ్ వద్ద రెండు రోజులు పాటు రిలే దీక్ష నిర్వహించారు. శనివారం సీపీఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్లో వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకురావడం దుర్మార్గమని, ఈ సవరణ కేవలం ముస్లిం మతం ఆర్థిక ములాలను దెబ్బతీయడమే అన్నారు. బీజేపీ కేవలం మత రాజకీయాలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందుతోందన్నారు. దేశవ్యాప్తంగా 9.40 లక్షల ఎకరాలు వక్ఫ్ ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి చట్ట సవరణ చేశారే తప్ప ముస్లింల ప్రయోజనాల కోసం కాదన్నారు. వక్ఫ్ బోర్డులో మెజారిటీ సభ్యులు ముస్లింయేతరులను పెట్టడం పెద్ద కుట్ర అన్నారు. వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని రద్దు చేసుకునేంతవరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

మదనపల్లె డీఎస్పీగా మహేంద్ర

మదనపల్లె: మదనపల్లె పోలీస్ సబ్ డివిజన్ డీఎస్పీగా ఎస్ మహేంద్ర శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా భీమవరం నుంచి మదనపల్లెకు బదిలీపై వచ్చారు. బాధ్యతల స్వీకరణ అనంతరం డీఎస్పీ మీడియాతో మాట్లాడుతూ మదనపల్లె సబ్ డివిజన్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కరించేందుకు, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. గుట్కా, పేకాట, మత్తు పదార్థాల అమ్మకాలు, రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రాయితీ ప్రాసెసింగ్ యూనిట్లను సద్వినియోగం చేసుకోండి

పీలేరు రూరల్: మామిడి పంటను సాగుచేస్తున్న రైతులు ప్రభుత్వం రాయితీపై మంజూరు చేసే ప్రాసెసింగ్ యూనిట్లును సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ డైరెక్టర్ హరినాథరెడ్డి, జాయింట్ డైరెక్టర్ దేవమునిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కాఉలారంపల్లిలో రమణారెడ్డి మామిడి తోటను మరియు సోలార్ డ్రైయర్‌యూనిట్‌ను పరిశీలించారు. మామిడిపంటను పండించే రైతులు పంటకు కవచం (కవర్) కట్టాలని సూచించారు. ఉద్యానశాఖ అద్వర్యంలో ప్రతిరైతుకు గరిష్ఠంగా 10వేల కవర్లు 50శాతం రాయితీపై మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

రికార్డింగ్ డ్యాన్సులు నిర్వహిస్తే చర్యలు

పెద్దమండ్యం: కలిచెర్ల పోలేరమ్మ జాతర సందర్భంగా చాందినీ బండ్ల వద్ద రికార్డింగ్ డ్యాన్స్‌లు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మదనపల్లె డీఎస్పీ మహేంద్ర అన్నారు. మండలంలోని కలిచెర్ల ఎస్‌వీఎస్ కళ్యాణ మండపం వద్ద శనివారం గ్రామస్థులు, చాందినీ బండ్ల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.

ఫలితం ఏదైనా ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



మదనపల్లె : పరీక్షలలో రిజల్ట్ ఏదైనా విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని వైఎస్సార్‌సీపీనియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్ సూచించారు. ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదల కావడం, మరి కొద్ది రోజుల్లో 10వ తరగతి ఫలితాలు రానుండడంతో, శనివారం ఆయన మాట్లాడుతూ పరీక్ష ఫలితాల నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, బంధు, మిత్రులు సమన్వయం పాటించాలన్నారు. పాస్ అయిన ఫెయిల్ అయిన క్షణికావేశానికి లోను కావద్దన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు ఫెయిల్ అయిన వారిని దుర్భాషాలాడటం, ఎగతాళి చేయడం, పక్కవాడిని చూసి నేర్చుకో అనే సూటిపోటి మాటలు వద్దన్నారు. ఫెయిల్ అయిన వారికి మళ్లీ అవకాశం వుందని ప్రోత్సహించడం, వారిని ప్రేమగా దగ్గర తీసుకోవడం మంచిదన్నారు.

మారుమోగిన రామనామ స్మరణ

పెద్దతిప్పసముద్రం : మండలంలోని కందుకూరులో శనివారం శ్రీ పట్టాభిరాముల వారి బ్రహ్మ రథోత్సవ కార్యక్రమం కనుల పండుగగా జరిగింది. మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణలు, రామనామ, గోవిందనామ స్మరణలతో ఆలయ ప్రాంగణం హోరెత్తింది. రథోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. రథానికి ప్రత్యేక పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వేద పండితులు ఉత్సవ మూర్తులను ప్రత్యేక పుష్పాలతో సుందరంగా అలంకరించారు. సీతారాముల ఉత్సవ మూర్తులను రథంపై ఊరేగించారు. సర్వాంగ సుందరుడైన శ్రీరామచంద్రమూర్తి రథంలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. గోవింద, రామ నామ స్మరణలతో గ్రామ పుర వీధులు మార్మోగాయి. భక్తి శ్రద్ధలతో రథాన్ని ముందుకు లాగారు. కోలాటలు, చెక్క భజనలు చూపరులను ఆకట్టుకున్నాయి.



కందుకూరులో రథం లాగుతున్న భక్తులు

శ్రీ వీరాంజనేయస్వామి రథోత్సవం:

మండలంలోని టి.సదుంలో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి రథోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త సోమసుందరం శర్మ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

టీడీపీ, జనసేనవి అవకాశవాద రాజకీయాలు

బి.కొత్తకోట : కూటమితో అధికారం పంచుకుంటున్న టీడీపీ, జనసేన పార్టీలవి అవకాశవాద రాజకీయాలని సీపీఐ, వీకేసీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు విమర్శించారు. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని రద్దు చేసి అమలును నిలిపివేయాలని శనివారం స్థానిక జ్యోతిచౌక్‌లో నిరసన ధర్నా నిర్వహించారు. చట్టాన్ని రద్దు చేయాలని నినాదాలు చేశారు. మత వ్యవహారాల్లో కేంద్రం జోక్యం తగదని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలపై ప్రజలు అప్రమత్తం కావాలన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కృష్ణప్ప, మనోహర్‌రెడ్డి, బషీర్‌ఖాన్, సచిన్, సింగన్న, రఘునాథ్, అమీర్‌సాబ్, కేకేపల్లె కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.